# టెక్నికల్ కోర్సులతో నైపుణ్యం పెంపు




ప్రసంగిస్తున్న ఆర్‌జేడీ నారాయణరెడ్డి

**ఆర్టీసీకాలనీ, న్యూస్‌టుడే:** వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి అడ్వాన్స్ టెక్నికల్ కోర్సులు దోహదపడతాయని టెక్నికల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. రామంతాపూర్‌లోని జేఎన్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులకు 'క్యాడ్, అడ్వాన్స్ టెక్నిక్' కోర్సులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆర్‌జేడీ నారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ శ్యాంసుందర్‌రెడ్డి, కోర్సు కోఆర్డినేటర్ డా. విద్యాసాగర్ ప్రసంగించారు. కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను ఆర్‌జేడీ అందజేశారు. అనంతరం రిసోర్స్‌పర్సన్లు రమేష్ కుమార్, నవీన్‌కుమార్, డా. వెంకటరమణలకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో షాహిన్, సురేశ్, రంజిత్‌సింగ్, విద్యాసాగర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.